www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 12 జనవరి 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలోని జాతీయ ఉపాధి హామీ చట్టం పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని ఎన్ఆరఈజిఎస్ పనుల్లో జరిగిన అభివృద్ధి పనులపై వివరాలను తెలుసుకున్నారు. కొన్ని గ్రామాల్లో పనిచేయ కుండా కూలీ చెల్లించిన వారిని తిరిగి చెల్లించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ మధుసూదన్‌రావు, ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసు, ఏపీడీ సత్య నారాయణ, ఎపిఒ గణపతి, పలు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆడిట్‌లో పాల్గొన్న అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు

పండుగ వినోదం భారం..

- చుక్కల్లో సినిమా టిక్కెట్ల ధరలు
- యాజమాన్యాల 'బ్లాక్' దందా
- సామాన్య ప్రేక్షకుని జేబులు గుల్ల
- అధికారులు ఉదాసీన వైఖరి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సంక్రాంతి పండుగ వచ్చింది. అధిక ధరలకు వినోదాన్ని కొనుక్కోవాల్సి వస్తోంది. అన్ని వర్గాల ప్రజలను అలరించే సినిమా ఇప్పుడు సగటు ప్రేక్షకులకు బహు భారంగా మారింది. టిక్కెట్ల ధరలు చుక్కల్ని తాకుతుండడంతో జేబులు గుల్లవుతున్నాయి. యాజమాన్యాలు యథేచ్ఛగా 'బ్లాక్' దందా కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు తరచూ వినిపిస్తున్నాయి.

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు 140 సినిమా థియేటర్లు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో అన్నపూర్ణ, సురేష్ ప్రొడక్షన్స్ యాజమాన్యాలు కొన్ని థియేటర్లను లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నాయి. సామాన్య, మధ్య తరగతి ప్రేక్షకులకు సినిమా భారంగా మారిందనే చెప్పవచ్చు. కొత్త సినిమా విడుదలయిందంటే జేబులు ఖాళీ అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం సంక్రాంతి పండుగ నేపథ్యంలో అనేక మంది సెలవుల్లో ఆయా ఊళ్ళు వెళుతుంటారు. బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులను కలుస్తారు. ఈ సందర్భంలో సినిమాలను చూసేందుకు ఆసక్తి చూపుతారు. దీంతో యాజమాన్యాలు వారి అవసరాలను ఆసరాగా చేసుకుంటూ టిక్కెట్లను యథేచ్ఛగా అధిక ధరలకు అమ్ముతున్నారు. రూ.100 అమ్మే ఒక్కో టిక్కెట్ ధర రూ.250 నుంచి రూ.350 కూడా కౌంటర్ల వద్దే విక్రయిస్తున్నారు. మల్టీ ప్లెక్స్, ఐనాక్స్ వంటి పెద్ద పెద్ద థియేటర్లలో సినిమాలు చూడాలంటే సామాన్య ప్రజలకు అందని ద్రాక్ష మాదిరిగానే ఉంటున్నాయి.

సీజన్, సినిమాకొక ధర

సినిమాను, హీరో, సీజన్ డిమాండ్‌ను బట్టి టిక్కెట్ల ధరలను పెంచుతున్నారు. బ్లాక్ టిక్కెట్ ధరలు మరింత పెంచుతున్నారు. ఇటీవల విడుదలైన అగ్ర హీరోల సినిమా టిక్కెట్ల ధరలు ఏకంగా రూ.300, రూ.500కు విక్రయిస్తున్నారు. బాల్కనీ అయితే రూ.600 నుంచి రూ.8000పై మాటే. మామూలు సినిమాలైతే రూ.300 వరకూ అమ్ముతున్నారు. వారాంతాలు, పండుగ సీజన్లలో ఒక కుటుంబం సినిమాకు కనీసం రూ.2 వేలు ఖర్చు చేయాల్సి వస్తోందంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే విడుదలైన పుష్ప-2 సినిమాకు బెనిఫిట్ షో పేరుతో ఒక్కో టిక్కెట్‌ను రూ.1000 నుంచి రూ.1200కి విక్రయించారు. అభిమానం పేరుతో సామాన్య ప్రేక్షకులు సైతం ఈ షో టిక్కెట్లను కొనుగోలు చేసి సినిమాలను చూస్తుండడం గమనార్హం. రెండు రోజుల క్రితం విడుదలైన గేమ్ ఛేంజర్ సినిమాకు కూడా ఫ్యాన్స్ పేరుతో రూ.1000 పైనే టిక్కెట్లు ధర వసూలు చేశారు. మొదటి వారం రోజులు రూ.300 వరకు టిక్కెట్ కౌంటర్లోనే విక్రయిస్తున్నారు. వారం తర్వాత రూ.250కి టిక్కెట్ ధర ఉంటుందని పలు థియేటర్ల యజమానులు తెలిపారు.

అధికారికంగానే 'బ్లాక్' దందా

పండుగలు, సెలవులు,వారాంతాలు వంటి ప్రత్యేక రోజుల్లో బ్లాక్ టిక్కెట్ల ధరల విక్రయం విచ్చలవిడిగా సాగుతోంది. థియేటర్ల ప్రాంగణంలోనే ఈ దందా జరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. థియేటర్ల సిబ్బందే టిక్కెట్లను అధిక ధరలకు అమ్ముతున్నా పోలీసులు కూడా పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై పలు చోట్ల అడిగితే ఆదేమని ప్రశ్నిస్తున్నా ప్రేక్షకులకు చేదు అనుభవం ఎదురవుతోంది.

ఆన్‌లైన్‌లోనూ అదే తీరు

థియేటర్లలో మాదిరిగానే ఆన్‌లైన్ లోనూ రెండు రకాలుగా టిక్కెట్లను అమ్ముతున్నారు. ఫస్ట్ క్లాస్ రూ.250, సెకండ్ క్లాస్ రూ.200 గా విక్రయాలు సాగిస్తున్నారు. ఆయా థియేటర్లను బట్టి వీటి ధరలు పెరుగుతాయి. 50 శాతం టిక్కెట్లను మాత్రమే ఆన్‌లైన్‌లో సామాన్యానికి పెడతారు. మిగిలినవి కౌంటర్‌లో విక్రయించాలి. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే ప్రేక్షకుడి ఫోటో టిక్కెట్‌పై నిబంధనల ప్రకారం ముద్రించాల్సి ఉంటుంది. ఎక్కడా ఇది అమలు కావడం లేదు. ఒకే వ్యక్తి పేరుతో నాలుగు నుంచి ఐదు టిక్కెట్ల వరకూ బుక్ చేస్తున్నారు. అలా బుక్ చేసిన టిక్కెట్లను బ్లాక్‌లో అమ్మకాలు జరుపుతున్నారు.

తిను బండారాలు, పార్కింగ్ కు అధిక వసూళ్లు

థియేటర్లలో నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్‌కు అదనపు వసూళ్లు పాల్పడుతున్నారు. జిఒ నెంబర్ 63 ప్రకారం పార్కింగ్‌కు ఎటువంటి రుసుము వసూలు చేయరాదని నిబంధనలు ఉన్నాయి. కానీ బైకుకు రూ.20, కారుకు రూ.40 నుంచి రూ.50 వరకూ వసూలు చేస్తున్నారు. తిను బండారాలది అదే పరిస్థితి. కూల్ డ్రింక్స్, పాప్ కార్న్, సమోసా, కూల్ కేక్, టీ, కాఫీ, వంటి ధరలు అధిక ధరలకే విక్రయిస్తున్నారు. కాకినాడ, రాజమహేంద్రవరం వంటి ప్రాంతాల్లో పెద్ద థియేటర్లలో రెండు సమోసాలు రూ.100, పాప్ కార్న్ రూ.150, టీ, కాఫీల ధరలు రూ.50 వరకూ విక్రయిస్తున్నారు. ఈ దోపిడీపై సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడం శోచనీయం.

బొబ్బర్లంక మధ్య డెల్టా పెద్ద కాలువలో నిర్వహిస్తున్న ఈతల పోటీలు

ఉత్సాహంగా ఈతల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల పరిధిలోని ఆత్రే యపురం వద్ద బొబ్బర్లంక మధ్య డెల్టా పెద్ద కాలువలో శనివారం ఈతల పోటీలు, పడవల పోటీలను ఎంపి గంటి హరీష్ మాధుర్, కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గోదావరి తీరాన ప్రకృతి రమణీయతతో అలరించే కోనసీమ ప్రాంత సంక్రాంతి సంబరాలను కేరళ తలపించే మాదిరిగా ప్రోత్సాహిక క్రీడాకారులను మరింత ప్రోత్సహించే విధంగా క్రీడా స్ఫూర్తితో ఈతలు పడవల పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంతరించిపోతున్న క్రీడలకు పూర్వ వైభవం తీసుకుని రావాలని ఆకాంక్షలకు అనుగుణంగా స్థానికంగా ఈ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 15 సంవత్సరాలలోపు వయసున్న బాలురు, బాలికల విభాగాలలో నిర్వహించిన ఈతల పోటీలను వారు ప్రారంభించారు. అదేవిధంగా పడవల పోటీలను ప్రారంభించారు. కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ క్రీడా కారులందరూ భద్రతాపరంగా లైఫ్ జాకెట్లు సెక్యూరిటీ పరికరాలతో క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. క్రీడల్లో సంబరాల తోపాటు ప్రోత్సాహక క్రీడాకారులను మరింత ప్రోత్సాహాన్ని అందించే దుకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తా న్నారు. తొలుతగా కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్య నందరావు క్రీడా పోటీలు నిర్వహణ సంబంధించి పూజాది కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించారు. అనంతరం కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, డి.రామకృష్ణ, ఎ.రామకృష్ణ, కెవి.సత్యనారాయణ రెడ్డి, ము దునూరి వెంకటరాజు, ఎంపిడిఒ వెంకటరమణ, తహశీల్దార్ టివి.రాజేశ్వరరావు, ఆర్గనైజర్ దండు శివ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక హబ్‌గా 'కోనసీమ'

ఆత్రేయపురం: కోనసీమ ప్రాంతాన్ని పర్యాటకులు ఆకర్షించేలా పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దామని పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం ఆత్రేయపురం కాలువ రేవు మధ్య డెల్టా కాలువలో నిర్వహిస్తున్న ఈతల పోటీలను, ఆత్రేయపురం రేవు నుంచి గ్రామం పొడవునా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆయన వీక్షించారు. స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు మాట్లాడుతూ లొల్ల లాకులను ఆత్రేయపురం పరిసర ప్రాంతాలను పర్యాటక తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

రంగవల్లులను తిలకిస్తున్న మంత్రి దుర్గేష్

రహదారి ఇలా.. ప్రయాణించేదెలా ..

శివల - గుడి గళ్ల రహదారి గోతులమయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని శివల నుంచి గుడి గళ్ల వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతినినడిచేందుకు కూడా వీలు లేకుండా ఉంది. ఈ రహదారి 20 ఏళ్లుగా పాడైపోయి ఉన్న పట్టించుకునే నాథుడే లేడని గ్రామస్తులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు శివలా గుడిగళ్ల, వెదురు బిడియం కొంపలు, కుడుపూరు, బాలాంతరం గ్రామ ప్రజలకు ఉప యోగపడుతుంది. రోడ్డు మొత్తం పెచ్చులూ డిపోయి ప్రయాణించాలంటే ప్రాణాలు అర చేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని వాహనదారులు చెబుతున్నారు. ఇక వర్షాకాలంలో పరిస్థితి చెప్పనవసరం లేదు. రాత్రి సమయంలో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ఒక సాహసమే. ఇక పరిసర గ్రామాల్లో పంటను తెచ్చుకునే రైతులు ఈ రోడ్డు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదకరంగా ఉన్న ఈ రోడ్డును వెంటనే ఆధునికీకరించాలని, పరిసర గ్రామాల ప్రజలు, ప్రయాణికులు, రైతులు రహదారి భవనాల శాఖ అధికారులను, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తిచేస్తున్నారు.

శివల గ్రామం నుంచి గుడిగళ్లవెళ్లే రహదారి దుస్థితి

'ఉపాధి' నిధులతో మెరుగైన మౌలిక సదుపాయాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులతోగ్రామాలలో మెరుగైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. మామిడికుదురు లో ఉపాధి హామీ చట్టం నిధులు రూ.29 లక్షలతో నిర్మించిన కొర్లకుంట సిమెంట్ కాంక్రీట్ రోడ్డును శనివారం ఎంఎల్ఎ ప్రారంభించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా అధ్వానంగా ఉన్న ఈ రహదారి ఆధునికీకరణతో లంక గ్రామాలైన పెదపట్నం, అప్పనపల్లి, బిదొడ్డవరం, పెదపట్నం లంకగ్రామాలకు లింక్ రోడ్డు గా ఎంతో ప్రయోజనం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మొహిద్దిన్, గోదావరి సెంట్రల్ ప్రాజెక్ట్ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు ఉపాధి హామీ ఎపిఓ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తున్న రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

అమిత్ షా రాజీనామాకు అఖిలపక్ష సమావేశం డిమాండ్

ప్రజాశక్తి -మామిడికుదురు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిసిసి అధ్యక్షుడి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది. నగరంలో శనివారం సిపిఎం, సిపిఐ, మండల మాల మహానాడు, కాంగ్రెస్ పార్టీ, ఆమ్‌ఆద్మీ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకునే అంబేద్కర్‌ని అవమానించడం దారుణమైన విషయమన్నారు దీనిని ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పీతల రామచంద్రరావు, సిపిఐ నాయకులు ఎం.బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల సుభాషిణి, మహమ్మద్ అరీఫ్, మాచవరపు శ్రీమన్నారాయణ, ఒంటెద్దు బాబి, అప్పన శ్రీరామకృష్ణ, బొంతు రాజేంద్రప్రసాద్, ఆమ్ ఆద్మీ నల్లి శ్రీనివాస్, మండల మాల మహానాడు బొంతు మణిరాజు తదితరులు పాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షుని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖిలపక్ష సమావేశం

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండలంపరిధి వెదురుమూడి గ్రామంలో పలు అభివృద్ధి పనులను శనివారం ఆయన ప్రారంభించారు. రూ 30 లక్షలతో నిర్మించిన అయిదు సిసి రోడ్లు, డ్రెయిన్లు, రెండు గోకులాలను ప్రారంభోత్సవం చేశారు. ఎంఎల్ఎ వేగుళ్ల అలాగే మండలంలో కోరుమిల్లి, కపిలేశ్వరపురం, అచ్యుతా పురం, అద్దంకివారిలంక, వల్లూరు, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు రూ.2 కోట్ల 2 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. రెండవ ప్రపోజల్ గా అంగర, కోరుమిల్లి , వాకతిప్ప, నాగులచెరువు, కేదార్లంక గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రెయిన్లకు రూ.1 కోటి 70 లక్షలకు ప్రపోజల్ పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల వెంకట్రావు, రెడ్డి ప్రసాద్, పుత్సల శ్రీను, బోనం వెంకట శ్రీనివాస్, అనసూరి బూరయ్య, ఇళ్ళ రాంబాబు, గుత్తుల కృష్ణమూర్తి, సుంద్రు రామకృష్ణ చౌదరి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెదురుమూడిలో సిసి రోడ్లు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

మందేశ్వరస్వామి ఆదాయం రూ.8.78 లక్షలు

ప్రజాశక్తి - కొత్తపేట

మండలంలోని మందపల్లి గ్రామంలో ఉన్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం శని త్రయో దశి సందర్భంగా యాత్రికులు అత్యధిక సంఖ్యలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి తైలాభిషేకములు రూ.4,52,590, ఆన్లైన్, పరోక్ష పూజలు ద్వారా రూ.3,80,800, అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 45,150 మొత్తం వెరసి రూ.8,78,540 ఆదాయం వచ్చిందని ఉప కమిషనర్, ఇఒ నల్లం సూర్య చక్రధర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల పంచాయతీ వద్ద ఆ గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ. బాపనయ్య పారిశుధ్య కార్మికులకు శనివారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ గ్రామ పారిశుధ్య నిర్వహ ణలో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికులను గౌరవించుకోవడం మన కర్తవ్యం అన్నారు. ప్రతి కార్మికుడు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పారిశుధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వర్తించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయ రెడ్డి, గుమస్తా శ్రీనివాస్, సత్తిబాబు, సుదర్శన్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

దుస్తులు అందజేసిన సర్పంచ్ చంద్రకళ, బాపనయ్య

గ్రామాల్లో సంబరాలకు సన్నాహాలు

ప్రజాశక్తి - రావులపాలెం

సంక్రాంతి పండుగ నేపథ్యంలో మండల గ్రామాల్లో సంబరాలకు సన్నాహాలు మొదలయ్యాయి. గ్రామాల్లో తెలుగుదనం ఉట్టిపడేలా లోగిళ్లి తళుక్కున మెరిసే రంగులతో దర్శనమిస్తూ కొత్తఅల్లుళ్లకు, బంధువులకు స్వాగతం పలుకుతున్నాయి. అలాగే గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు ప్రత్యేక గేలరీలు ఏర్పాట్లు చక చకా జరిగిపోతున్నాయి. మండల కేంద్రం సిఆర్‌సి రోడ్డులో పరదాలు ఏర్పాటు చేవారు. అలాగే జానకమ్మ రావి వద్ద సంబరాలకు సన్నద్ధం చేస్తున్నారు. జాతీయ రహదారి చేరువలో రావులపాడు పంచాయతీ పరిధి లక్ష్మీ పోలవరం వైపు వెళ్లే రోడ్డులో గల ఖాళీ ప్రదేశంలో సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈతకోట జాతీయ రహదారి చెంత ఖాళీ ప్రదేశంలో ఏర్పాట్లు సిద్ధమవుతన్నాయి.

సంక్రాంతి సంబరాలకు సిద్ధం అవుతున్న ప్రదేశాలు

కార్టూ'నిజం'



రేషన్ బియ్యం మాఫియా
రేషన్ బియ్యం..
అక్రమ రవాణా

ఘనంగా సంక్రాంతి సంబరాలు



చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల కళాశాల విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. భోగి మంటలు వేశారు. పలుచోట్ల బొమ్మలకొలువులు ఏర్పాటుచేశారు.

కాట్రేనికోన: చెయ్యేరు శ్రీనివాసా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. ఈ సంక్రాంతి సంబరాల్ని జెఎన్‌టియుకె డైరక్టరీ ఆఫ్ అకడమిక్ ప్లానింగ్ అధికారి డాక్టర్ బి.బాలకృష్ణ ప్రారంభించారు. ఆయన ప్రసంగిస్తు తెలుగుదనం ఉట్టుపడేలా సాంస్కృతి, సంప్రదయాల మేళవింపుతో జరుపుకునేదన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్.శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడన్నీ సంక్రాంతి అంటారని, ఈ పండగ ముఖ్య ఉద్దేశం చెడుపై మంచి, నిరాశపై ఆశను, చీకటి పై కాంతి విజయమును సూచిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో విద్యార్థినులు ముగ్గులు వేసి, గొబ్బిమ్మలు పెట్టి, భోగి మంటలు చుట్టు తిరిగి సంక్రాంతి లక్ష్మి పాటలు పాడారు. జ్ఞాన కాంతులు వెదజల్లే భోగి మంటలు, హరిదాసు సంకీర్తనలు, పిండి వంటలు, రంగవల్లులు, గేమ్స్ స్టాల్స్, డూడూ బసవన్నలు, సంక్రాంతి లక్ష్మి పాటలతో కళాశాలలో ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆట పోటీలలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు జెఎన్‌టియుకెకు చెందిన డైరక్టర్ ఆఫ్ ప్లానింగ్, అకడమిక్స్ విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డివిఎన్ఎస్.వర్మ, కళాశాల పాలకవర్గ సభ్యులు సందీప్ లు, కళా శాల విద్యాశాఖాధికారిణి జయలక్ష్మి, వివిధ విభాగాల అదిపతులు, అధ్యాప కులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **కొత్తపేట:** సంక్రాంతి సందర్భంగా ప్రియ దర్శినీ బాలవిహార్ లో ఏర్పాటు చేసిన మెగా బొమ్మల కొలువును స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ప్రారంభించారు. అనంతరం ప్రియదర్శినీ బాలవిహార్ వ్యవస్థాపకులు అద్దంకి కేశవరావు విగ్రహానికి పూల మాలవేసి అంజలి ఘటించారు. తదుపరి జ్యోతి ప్రజ్వలన చేశారు. తెలుగు వారి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా ఇంత పెద్ద బొమ్మల కొలువును ఏర్పాటు చేసిన కరస్పాండెంట్ అద్దంకి బుద్ధచంద్రదేవ్ కుటుంబ సభ్యులను, బొమ్మల కొలువు విశిష్టతను వివరించిన చిన్నారులు అనురాగ్, గ్రేసీలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మీ భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాసు, ముత్యాల బాబ్జీ, విళ్ళ మారుతీ ప్రసాద్, దేవపాటి వెంకటేశ్వర రావు, కాసా విద్యా సాగర్, చోడపనీడి భాస్కర రావు, కోట్ల విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చిన్నారులందరూ సంప్రదాయ దుస్తులలో హాజరయ్యారు. బొమ్మల కొలువును మూడురోజులు అందరి సందర్శనార్థం ఉంచుతామని ప్రియదర్శినీ బాలవిహార్ అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య అన్నారు. **రామచంద్రపురం:** స్థానిక రాజారత్న కిట్స్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంక్రాంతి పండగ ప్రారంభ వేడుక భోగిమంటలతో ప్రారంభించారు. ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటను వెలిగించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎం.వంశీ పవన్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలు అద్దం పట్టే పండగ సంక్రాంతి అని అందుకనే సంక్రాంతిని పెద్ద పండుగ అని పిలుస్తారని వివరించారు. మన సాంస్కృతి, సంప్రదాయాలను ముందుకు తీసుకు వెళ్ళేందుకు సంక్రాంతి పండగను నేటి తరానికి ముందు తరానికి పరిచయం చేయాలన్నారు. పల్లెల్లో ఆనందోత్సవాలతో సంక్రాంతి ఉత్సవాలు నిర్వహిస్తారు అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, రవిధర్, రామారావు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొమ్మల కొలువును తిలకిస్తున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

రామచంద్రపురంలోని రాజరత్న కిట్స్ కళాశాలలో వేసిన భోగి మంట

నేరాలు ఘోరాలు

భార్యను గాయపరిచిన భర్త అరెస్టు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

భార్యను గాయపర్చిన భర్తను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన దానం నాగబాబు ఇటీవల పిల్లలు పుట్టడం లేదనే నెపంతో తన భార్య శేషరత్నం పట్ల ఉన్మాదిలా మారి తీవ్రంగా గాయపర్చాడు. ఈ సంఘటనపై ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై శనివారం తాటిపర్తిలో ఉన్న నాగబాబును అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

16 కోడి కత్తుల స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

కోడిపందేలకు ఉపయోగించే 16 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ వి.మౌనిక అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కోడిపందేలకు సంబంధించి 55 మంది పాత నేరస్తులను బైండోవర్ చేసి తహశీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి కోర్టులో హాజరు పరచినట్లు చెప్పారు. గతంలో కోడిపందాలు నిర్వహించిన గ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. పండుగ పర్వదినాలను కోడి పందాలు, జూదాలకు తావు లేకుండా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

మైనర్లు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - పిఠాపురం

ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను సిఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అడ్డుకున్నారు. శనివారం పిఠాపురం టౌన్‌లో వాహనాలను తనిఖీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడ్, రష్ డ్రైవింగ్, పత్రాలు లేని వాహనాల్ని తనిఖీ చేసి సీజ్ చేశారు. పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో... కొంతమంది మైనర్ బాలురు వాహన చోదకులుగా మారి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని అడ్డుకున్నారు. వారి తండ్రి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులకు హెల్మెట్లు ధరించి సేఫ్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు రైల్వే స్టేషన్ కు సమీపంలో ఉన్న డ్రెయినేజ్ వద్ద జమాల్పూర్ జంక్షన్ నుంచి సికింద్రాబాద్ వెళ్ళుచున్న ట్రైన్ నుంచి సుమారు 60 నుంచి 65 సంవత్సరాల వయసు గల ఒక గుర్తి తెలియని వ్యక్తి పడిపోయి మృతి చెందాడు. రైల్వే స్టేషన్ అధికారులు ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ కె.నరేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

గేదెల రాజు చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక విద్యుత్ నగర్‌లోని ఐడియల్ డిగ్రీ కళాశాలలో జరిగిన నేషనల్ యూత్ డే వేడుకల్లో గేదెల రాజు చిత్ర యూనిట్ సందడి చేసింది. కాకినాడకి చెందిన చైతన్య మోటూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా, రవిఆనంద్ చిన్నిబిల్లి, రామచంద్రం పుణ్యమంతుల ప్రధాన పాత్రలో నటించారు. ప్రముఖ సింగర్ రఘు కుంచే సమర్పణలో వస్తున్న ఈ చిత్రంలో ఆయనే టైటిల్ పాత్రలో నటించి, సంగీత దర్శకత్వం వహించారు. దర్శక నిర్మాతలు, నటులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ వాసు మాట్లాడుతూ చిత్రం విజయం సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు. చిత్రంలోని రాజో గేదెల రాజా పాటకు విద్యార్థులు హుషారుగా డాన్స్ చేశారు.

పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య, మరియు ఇతర సిబ్బందికి సంక్రాంతి సందర్భంగా నూతన దుస్తులు, సబ్బులు పంపిణీ చేశారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎస్.కుమార్‌రాజా, కార్యదర్శి చక్రవర్తి చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న, వైస్ ఎంపిపి దారా వెంకటరమణ, వార్డు సభ్యులు ఎస్.రాము, కొల్లు చిన్న తదితరులు పాల్గొన్నారు.

వల్లభస్వామికి రూ.1.61 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామికి శనివారం ఒకరోజు రూ.1.61 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.82,960, అన్నదాన విరాళాల ద్వారా రూ.59,901, కేశఖండన ద్వారా రూ.2,320, తులాభారం ద్వారా రూ.400, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.15,975 వెరసి రూ.1,61,556 ఆదాయం వచ్చిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. యాత్రికులకు ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు సేవలందించారు.

ఘనంగా ఆదిత్య కలర్స్-2025 యువజనోత్సవాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో నిర్వహిస్తున్న యువజనోత్సవాలు మూడవ రోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్ సాగిలి, ఎస్‌పి విక్రాంత్‌పాటిల్, ఛాన్సలర్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సినీ నటుడు కిరణ్ అబ్బవరం పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విదేశీ విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థునులు సాంప్రదాయ దుస్తుల్లో ఫ్యాషన్ షో నిర్వహించారు. లేజర్ షో అద్భుతంగా సాగింది. వివిధ విభాగాలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రిన్సిపల్స్, డీన్‌లు, విభాగాధిపతులను ఆదిత్య ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి అభినందించారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశం చేశాయి. ఉమ్మడి జిల్లా కేంద్రమైన కాకినాడ పట్టణంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభలు ఈ వారంలో నిర్వహించిన విషయం విధితమే. యుటిఎఫ్ ఏర్పడిన అనంతరం తొలి మహాసభకు జిల్లా వేదికైన విషయం విధితమే. గడిచిన 50 సంవత్సరాలుగా అనేక విజయాలను ఆ సంఘంతన ఖాతాలో నమోదు చేసుకుంది. ఉపాధ్యాయ ఉద్యమాలలో కీలక భూమిక పోషించింది. ఈ సంఘం నుంచి పిడిఎఫ్ ఎంఎల్‌సీలుగా ఎన్నికైన పలువురు ప్రతినిధులు శాసన మండలిలలో గళం వినిపించి పోరాట పటిమను కొనసాగించారు. తాజాగా జరిగిన ఉప ఎన్నికలలోనూ విజయఢంగా మోగించారు. ఈ స్వర్ణోత్సవ సభకు 26 జిల్లాల నుంచి ఉపాధ్యాయులు హాజరవటంతో ఉద్యమాల గడ్డ మరో సారి ఎరుపెక్కింది. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యా సదస్సు, సాహిత్య సదస్సు, మహిళా సదస్సు చైతన్యాన్ని నింపాయి. విద్యా వ్యవస్థలో వస్తున్న పోకడలు, సాహిత్యం ఆవశ్యకత, మహిళలపై కొనసాగుతున్న వివక్ష వంటి వాటిపై వక్తలు ప్రసంగించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకోవటంతో పాట సాధించిన విజయాలను మననం చేసుకున్నారు. అదే విధంగా నూతన కార్యవర్గాన్ని ఈ మహాసభ ఏక గ్రీవంగా ఎన్నుకొని 51వ వసంతంలోకి అడుగుపెట్టింది.

బరి తెగించారు

సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలోని జూదరాయుళ్లు బరి తెగించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటైన బరులు పాలనా యంత్రాంగం ప్రకటనలలోని డొల్లతనాన్ని మరో సారి దర్పణం పడుతున్నాయి. కోడి పందేలు, గుండాట వంటి జూదక్రీడల చాటున వందల కోట్లు ప్రతి ఏటా చేతులు మారుతున్న విషయం విధితమే. ఇటువంటి ఆటలను ప్రోత్సహించేది లేదంటూ న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేశాయి. అయితే పాలకుల చిత్తశుద్ధి నేతి బీర చందంగా మారటంతో ప్రతిఏటా నిర్వహణ పరిపాటిగా మారింది. తాజాగా కూటమి ప్రభుత్వంలో ముఖ్యనేతల కనుసన్నలలో ఇప్పటికే యదేచ్ఛగా బరులు ఏర్పాటవుతున్నాయి.జనసేన, టిడిపిలతో పాటు బిజెపి నేతలు సైతం నిర్వహకుల వెనుకుండి నడిపించటం ఆందోళనకు గురి చేస్తోంది. కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే పోలీసు అధికారులు హెచ్చరించిన విషయం విధితమే. అయితే ఈ ఏడాది ఏ మేరకు కట్టడి చేస్తారో వేచి చూడాల్సి ఉంది.

ప్రయాణికులపై ఛార్జీల భారం

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణీకుల ఛార్జీల భారం గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ సుమారుగా 270 సర్వీసులు మాత్రమే కేటాయించింది. ఒక్కో సర్వీసుకు 35 టికెట్లు చొప్పున లెక్కించినా 9450 టికెట్లకు మాత్రమే ఆర్టీసీ అవకాశం కల్పించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది జిల్లాకు వస్తారని అంచనా. అయితే పాలక ప్రభుత్వం ప్రజారవాణా వ్యవస్థ ద్వారా కనీసం 30 శాతం మందికి సైతం ప్రయాణ అవసరాలు తీర్చలేని దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ బస్సులు, కార్లను ప్రయాణీకులు ఆశ్రయిస్తున్నారు. పండుగు నేపథ్యంలో పెరిగిన రద్దీ దృష్ట్యా ప్రైవేట్ ఆపరేటర్లు ఇష్టారీతిన పెంచిన ఛార్జీల మోత జేబులకు చిల్లుపెడుతోంది. అధిక ఛార్జీల వసూళ్లపై చర్యలు తీసుకుంటామంటూ రవాణా శాఖ అధికారులు చేస్తున్న ప్రకటనలు ఆచరణలో అమలుకు నోచుకోవటంలేదు. దీంతో యదేచ్ఛగా వసూలు జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి పండుగ తర్వాత అయినా చార్జీల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

ఎపి పేపరు మిల్లు కార్మికోద్యమంలో మరో మైలు రాయి

ఎపి పేపరు మిల్లు కార్మికోద్యమం మరో మైలు రాయిని దాటింది. వేతన ఒప్పందం కోసం కార్మిక సంఘాలు ప్రకటించిన సమ్మె నేపథ్యంలో పేపరు మిల్లు యాజమాన్యం లాకౌట్ ప్రకటించటంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. దీంతో కార్మికులు చేపట్టిన నిరసనలు మిన్నంటాయి. దీంతో అధికార యంత్రాంగం ఒత్తిడి తేవటంతో యాజమాన్యం దిగొచ్చింది. కార్మిక సంఘాలతో చర్చలు జరిపింది. 24 గంటలలోనే తమ లాకౌట్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో కార్మికులు యదావిధిగా ఈ వారంలో విధులకు హాజరయ్యారు. అయితే యాజమాన్యం కార్మికులకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేసేవిధంగా పాలనా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపించాల్సి ఉంది.

మినీ గోకులాల షెడ్లు ప్రారంభం

గొల్లవిల్లిలో శిలాఫలకం ఆవిష్కరించిన ఎంఎల్‌ఎ ఆనందరావు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల ఉపాధి హామీ చట్టం నిధుల ద్వారా నిర్మించిన మినీ గోకులాల షెడ్లను శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు.

ఉప్పలగుప్తం: గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రణాళిక రూపొందించామని అందులో భాగంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. గొల్లవిల్లిలో ఉపాధి హామీ చట్టం నిధులు రూ.2.5లక్షలతో నిర్మించిన గోకులం షెడ్‌ను శనివారం ఎంఎల్‌ఎ ఆనందరావు ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే రూ.9 లక్షలతో అదే పంచాయతీ వాడపర్రు పంట కాలువ గట్టుపై నిర్మించిన సిసి రోడ్డును కూడా ఎంఎల్‌ఎ ఆనందరావు ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, టిడిపి మండల అధ్యక్షులు అరిగెల నానాజీ, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, నీటి సంఘం అధ్యక్షులు నల్లా సత్యనారాయణ, ఎంపిడిఒ పిఆర్‌సి.రాజ్ కుమార్, ఉపాధి ఎపిడి డి.రాంబాబు, ఎపిఒ వి.రాజామణి, కూటమి నాయకులు మంచెం బాలకృష్ణ, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, రవణం మధు, గొలకోటి సత్తిరాజు, ఆకుల సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం**: కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని చేస్తుందని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మండలంలోని చిన కొత్తలంక, అయినాపురం గ్రామ పంచాయతి పరిధిలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లు, గోకులం షెడ్లను శనివారం ఆయన ప్రారంభించారు. చిన కొత్తలంకలో సుమారు రూ.10లక్షల తో నిర్మించిన సిసి రోడ్డు, రెండు గోకులం షెడ్లను, అలాగే అయినాపురంలోని సాలిపేట, బొర్రా గట్టు, మోకా వారిపేట వీధుల చెరువు తదితర గ్రామాల్లో 30 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎంఎల్‌ఎ సుబ్బరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కార్యక్రమంలో ఎంపిపి కోలా గంగాభవాని, ఎంపిడిఒ టిఎస్. వెంకటాచార్య, పంచాయతీ రాజ్ ఇన్‌ఛార్జ్ డిఇఇ కె.శ్రీనివాస్, ఇఒపిఆర్‌డి సిహెచ్.లక్ష్మీ కళ్యాణి, చిన కొత్తలంక సర్పంచ్ పొత్తూరి ఉమారాణి, అయినా పురం సర్పంచ్ మోకా రామారావు,

నవాబుపేటలో గోకుల షెడ్డును ప్రారంభిస్తున్న ఎంపిడిఒ రాజు

కార్యక్రమంలో పాల్గొన్న ముమ్మిడివరం ఎంఎల్‌ఎ సుబ్బరాజు

టిడిపి నాయకులు గుత్తుల సాయి, చెల్లి అశోక్ గొల్లకోటి దొరబాబు గుద్దటి జమ్మి, పి.నాగరాజు వర్మ, ఎపిఒ డి.వెంకటేశ్వరరావుతో పాటు పలువురు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:**ఉపాధి హామీ చట్టం, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆత్రేయపురం గ్రామంలో నిర్మించిన గోకులం షెడ్డును కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, ఆర్‌డిఒ శ్రీకర్ లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి కషి చేస్తుందని అన్నారు. **ఆలమూరు:** పాడి రైతుల పురోభివృద్ధికి మినీ గోకులాల షెడ్లు దోహదం చేస్తాయని ఎంపిడిఒ, ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ ఎ.రాజు అన్నారు. మండలంలోని నవాబుపేటలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసిన గోకుల షెడ్డును ఆయన స్థానిక నేతలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాజు మాట్లాడుతూ మండలంలో మొత్తం 49 గోకులాలు అర్హులకు మంజూరు చేయగా అందులో 22 ఇప్పటికే పూర్తి చేశామన్నారు. మిగిలిన వాటిని ఈ నెలాఖరులోగా సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణతో తప్పకుండా పూర్తి చెయ్యాలని వారికి ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నామాల సత్తిబాబు, మాజీ సర్పంచ్ గురు చంద్ర స్వరూప్, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దిరాజు, కూటమి నాయకులు ఈత సుబ్బారావు, గోపి రాముడు, సింగం శెట్టి రాజు, వరసాల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న భోగి పిడకల విక్రయాలు

ప్రజాశక్తి - అమలాపురం/మామిడికుదురు

మామిడికుదురులో భోగిదండలు అమ్ముతున్నచిరు వ్యాపారి

సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి మంటలో వేసే భోగి పిడకల అమ్మకాలు పట్టణ వీధుల్లో జోరందుకున్నాయి. ఒక ప్పుడు సంక్రాంతి సందర్భం గా పిల్లలు గోవు పేడతో ప్రత్యేకంగా పిడకలు తయారు చేసుకునేవారు. ప్రస్తుతం బిజీ బిజీ గా తీరికలేని కాలంలో గోవు పేడతో పిడకలు తయారు చేసే సంప్రదాయానికి స్వస్తి పలికి మార్కెట్లో భోగి పిడకలు అమ్మకానికి దర్శనమిస్తున్నాయి. **మామిడికుదురు**: భోగి పండుగకు చిన్నారులు భోగి పిడకలు వేసేందుకు ఎంతో పోటీపడేవారు వీటి కోసం నెల రోజులు ముందు నుంచి కచరత్తుల ప్రారంభించే వారు ఆవు పేడ సేకరించడం కోసం తంటాలు పడేవారు ఎవరు ఎంత పెద్ద దండ చేస్తారో అంటూ పోటీ పడేవారు నేడు పరిస్థితులు మారాయి. ఎవరి పనుల్లో వారు మునిగిపోయేవారు ఉపాధి అవకాశాల కోసం పల్లెల నుంచి పట్టణాలకు వెళ్లిన వారి పిల్లలు పట్టణాల్లో భోగి పిడకలు వేసే అవకాశం లేక స్వగ్రామమైన పల్లెటూర్లకు వచ్చారు. భోగి పండగ నేపథ్యంలో పిల్లలు అవసరాలకు అనుగుణం గా మార్కెట్లోనూ రెడీమేడ్ భోగి దండలు అమ్మకానికి సిద్ధమయ్యాయి దండ రూ.30 నుంచి రూ. వంద వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. మామిడికుదురు సెంటర్లో తటవర్తి మాణిక్యాలరావు అనే వ్యాపారి వారం రోజులు ముందునుంచి భోగి పిడకలు అమ్మకాలు ప్రారంభించారు.

వాటర్ ట్యాంక్ పనులు వేగవంతం

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని నడిపల్లి పంచాయతీ పరిధి జలజీవన్ మిషన్‌లో భాగంగా రూ.65 లక్షల అంచనాతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మాణ పనులు శరవేగంగా వేగంగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం, కేంద్ర ప్రభుత్వం 50 శాతం నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం అండర్ గ్రౌండ్ కాంక్రీట్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సర్పంచ్ బీర సత్యవేణి, ఉప సర్పంచ్ ఎ.రవీంద్రనాథ్ చౌదరి తెలిపారు. శనివారం వారు నిర్మాణ పనులను పరిశీలించారు.

సంక్రాంతి సంబరాల వివరాలను తెలుపుతున్న ఉత్సవ కమిటీ

బీచ్‌లో సంక్రాంతి సంబరాలకు తరలి రావాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎస్.యానాం బీచ్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలకు ప్రజలు తరలి రావాలని సంక్రాంతి సంబరాల ఉత్సవ కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం బీచ్ లో కమిటీ సమావేశం నిర్వహించింది. ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు ప్రతిష్టాత్మకంగా ఈ సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నా రన్నారు. సంబరాలకు బీచ్‌కు వచ్చే వారికోసం యుద్ధ ప్రాతిపదికన మూడు రహదారులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే 75 వేల వాహనాలు నిలిపేందుకు విశాలమైన పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేశామన్నారు. సముద్ర స్నానాలు చేసే వారి కోసం రక్షణ, మరుగుదొడ్లు తాగునీటి సదుపాయం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశామన్నారు. జబర్దస్త్ టీం సినీ తారలు ప్రముఖ హాస్యనటులు, మిమిక్రీ ఆర్టిస్టులు మ్యాజిక్ షోలు తదితర వాటిని నిర్వహించేందుకు విశాలమైన వేదిక ఏర్పాటు చేసి ఒకేసారి 5 వేలమంది వీక్షకులు కూర్చుని సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అమలాపురం నియోజకవర్గంలో గోవా బీచ్ ను తలపించే విధంగా ఎస్.యానాం బీచ్ ను తీర్చిదిద్ది నిరుద్యోగులకు ఇక్కడ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ధ్యేయంతో ఎంఎల్‌ఎ ఆనందరావు బీచ్ పై ప్రత్యేక దృష్టి సారించి పర్యాటకులను ఆకర్షించే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా బీచ్ లో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో రాష్ట్ర మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంపీలు అధికారులు పాల్గొననున్నారని అన్నారు. సంబరాలకు అధిక సంఖ్యలో తరలివచ్చి బీచ్ అందాలను ఆస్వాదించి సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సంక్రాంతి సంబరాల ఏర్పాట్ల కరపత్రాన్ని విడుదల చేశారు. సమావేశంలో కమిటీకి చెందిన దంగేటి వెంకటరెడ్డి నాయుడు, లంకే భీమరాజు, పలచోళ్ళ పద్మనాభం, ఇసుక పట్ల రఘుబాబు, అయితాబత్తుల రాజశేఖర్, జోగి రాజా,పలచోళ్ళ బుజ్జి, పినిశెట్టి నరసింహారావు, ఉలిశెట్టి దొరబాబు, అయితాబత్తుల అజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - మండపేట

స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ సిస్టర్ సినీ జోస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు హాజరయ్యారు. ఆయనకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఎంఎల్‌ఎ చేతుల మీదుగా భోగి మంట వెలిగించి ఉత్సవాలను ఆరంభించారు. విద్యార్థులపై రేగుపండ్లు వేసి ఆశీర్వదించారు. గంగిరెద్దులు, రంగవల్లుల పోటీలతో పాటు పలు సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేగుళ్ల మాట్లాడుతూ తాను కూడా మిషనరీ స్కూల్లో చదివిన వాడినేనని అన్నారు. క్రైస్తవ మిషనరీ పాఠశాలలో తెలుగు సంప్రదాయాలను, హిందూ సంస్కృతిని ప్రతిబింబించే సంక్రాంతి పండుగను నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చిట్టూరి సతీష్, కరస్పాండెంట్ సిస్టర్ షిబా, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మరియా, యన్ట్రీసా, విజయ, ఆర్‌సిఎం చర్చి ఫాదర్ రత్నాకర్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎంఎల్‌ఎ వేగుళ్ల తదితరులు

సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, గురువులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-పెరవలి

కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984-1985 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం శనివారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అప్పటి గురువులు ఈడుపుగంటి సుబ్బారావు, బమిడిపాటి సుబ్బారావు, బి.కృష్ణమూర్తి, పెదపూడి నారాయణరావు, ప్రస్తుత హెచ్‌ఎం చోడపనీడి రామాంజనేయులును ఘనంగా సత్కరించారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపారు వారు విద్య అభ్యసించిన హైస్కూల్లో అసంతృప్తిగా ఆగిపోయిన ప్రహరీ గోడ నిర్మాణానికి పూర్వ విద్యార్థులు, నాయకుల సహకారంతో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్, జేష్ట వెంకటేశ్వరరావు, వీరమల్ల శ్రీనివాస్, కరుటూరి రామ్మోహన్ రావు, నిమ్మల శ్రీనివాస్, రామడుగుల సూర్యనారాయణ, భావన కృష్ణమూర్తి, సాదా మునీశ్వరరావు, దూడల సత్యనారాయణ, బొండాడ విశాలాక్షి, టివి.జానకిరాణి, అనపర్తి సీతారత్నం పాల్గొన్నారు.

అరుణ జ్యోతి బయోవెంచర్స్ ఫ్యాక్టరీకి నోటీసులు

ప్రజాశక్తి-తాళ్లపూడి

గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జమా ఖర్చులు, ఆస్తులు అప్పులు, ఉద్యోగుల వివరాలు, వంటి 9 రకాల పరిశ్రమ సంబంధిత వివరాలను అందించాలని అన్నదేవరపేటలోని అరుణ జ్యోతి బయో వెంచర్స్ లిమిటెడ్ కంపెనీకి నోటీసులు అందించినట్లు ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు వెంచర్స్ లిమిటెడ్ అకౌంటెంట్ మధుకి నోటీసు అందజేసినట్లు ఎఎస్ఒ తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లాలోని కొన్ని పరిశ్రమలను ఎంపిక చేసి డేటా ఆధారంగా ఆదాయ అంచనాలు చేస్తామని, కావున పరిశ్రమల యాజమాన్యాలు సరైన డేటాను అందించాలని జోడాలఅన్నారు. ఆయన వెంట విఆరఒ కావూరి నాగేశ్వరరావు ఉన్నారు.

పలువురికి పెందుర్తి, బత్తుల పరామర్శ

ప్రజాశక్తి - సీతానగరం

ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ దంపతులు, పెందుర్తి అభిరామ్ శనివారం పరామర్శించారు. మిర్తిపాడులో వాకలపూడి రామకృష్ణ తల్లి ఇటీవల మృతి చెందారు.కాటవరం గ్రామంలో చిట్టూరి కాశీ తండ్రి చిట్టూరి లచ్చారావు మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ బత్తులు పరామర్శించారు.

ఘనంగా వివేకానంద జయంతి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

స్థానిక వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల నందు స్వామి వివేకానంద జయంతిని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె. నరసింహారావు అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి తరం స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. పలువురుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె. మనోహర్, సేవారత్న కరాటం ప్రవీణ్, యాలంగి వరప్రసాద్, హైకోర్టు న్యాయమూర్తి ముషిణి రామకృష్ణారావు, డాక్టర్ రాయుడు శ్రీరామనంద్రమూర్తి, వెంకట శ్రీనివాస్, వాణి స్నేహిత పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు ఎం.మెరికమ్మ హెచ్చరించారు. ఎపి హైకోర్టు, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో కోడిపందేలు, గుండాట, పేకాట క్లబ్బులు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM O.S.713/2022

Between:
Sri Putla Ganga Bhavan Rao and 2 others ...Plaintiffs
And:
Sri Mulaguri Raghavendra Prasad and 3 others ...Defendants

SUMMONS

To,
D-2: **Smt. Beri Srinivasa Veera Rama Prasad Rao,**
W/o. late Venkata Ratnam,
R/at Vulapalli Village,
Bikkavolu Mandal,
East Godavari District.
D-3: **Sri Tetala Surendra Reddy,**
S/o. T. Muni Reddy, R/at D.No.10-23,
Bapanamma Street,
Anaparthi Village and Mandal,
East Godavari District.

Whereas the above named plaintiffs filed the above suit against both of you for grant of permanent injunction in O.S.713/2022 on the file of the Hon'ble II Addl. Junior Civil Judge at Vizianagaram and the matter stands posted to **27-01-2025** for your appearance. Take notice that in the above proceedings you are hereby directed to appear before the Hon'ble II Addl. Junior Civil Judge, Vizianagaram on **27-01-2025** at **10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
R.V.K. NAIDU,
Advocate
Visakhapatnam
Cell: 9441595993.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM I.A.695/2022 in O.S.713/2022

Between:
Sri Putla Ganga Bhavan Rao and 2 others ...Petitioners/Plaintiffs
And:
Sri Mulaguri Raghavendra Prasad and 3 others ...Respondents/Defendants

NOTICE

To,
R-2: **Smt. Beri Srinivasa Veera Rama Prasad Rao,**
W/o. late Venkata Ratnam,
R/at Vulapalli Village,
Bikkavolu Mandal,
East Godavari District.
R-3: **Sri Tetala Surendra Reddy,**
S/o. T. Muni Reddy, R/at D.No.10-23,
Bapanamma Street,
Anaparthi Village and Mandal,
East Godavari District.

Whereas the above named petitioners filed the above I.A. against both of you for grant of temporary injunction in I.A.695/2022 in O.S.713/2022 on the file of the Hon'ble II Addl. Junior Civil Judge at Vizianagaram and the matter stands posted to **27-01-2025** for your appearance. Take notice that in the above proceedings you are hereby directed to appear before the Hon'ble II Addl. Junior Civil Judge, Vizianagaram on **27-01-2025** at **10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
R.V.K. NAIDU,
Advocate, Visakhapatnam
Cell: 9441595993.

CHANGE OF NAME

I, PARTAMSETTI KRISHNAVENI, C/o. Partamsetti Giridhar, D.No. 89-31-5, Sai Nagar, Morampudi (Rural), Satellite City, E.G.Distrct, A.P., PIN: 533107, A.P. My Daughter name is changed name from **PARTHAMSETTI TANSHIKA** (Old Name) to **PARTAMSETTI TANSHIKA** (New Name). Hence forth being called **PARTAMSETTI TANSHIKA,** D/o. Partamsetti Krishnaveni, for all purpose.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, KAKINADA DIVISION

Short Tenders invited from contractors for NIT No. 52 to 62/2024-25, Dt: 11-01-2025 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 11 works Est. cost of Rs. 3.76 Lakhs to Rs. 27.30 Lakhs.
Last date for receipt of short tender notice Dt: 27-01-2025 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457.
Sd/- **EXECUTIVE ENGINEER**
APEWIDC, Kakinada

Notice to Respondents 2 to 7 by way of Substituted Service

In the Court of the Principal Senior Civil Judge, Rajahmundry
I.A. No. 230/2024 in **I.P. No. 17/1989** in **O.R. No. 6/1991**

Between:
Mattapalli Venkata Ramayya, S/o. Surya Rao, Hindu, aged 75 years, Occupation: Nil, R/o. Majetivari Street, Rajahmundry ***...Petitioner***
AND
1) Income Tax Officer, B-Ward, No.2, Rajahmundry and Others ***...Respondents***

Notices to Respondents 2 to 7
2) Ranga Jewellery Mart, Rep. by its Prop: M.Venkata Ramayya, Hindu, 79 years, Main Road, Rajahmundry.
3) Maddi Andala Kasturi, W/o. Rangam Hindu, aged 46 years, Trade, Gundu vari Street, Rajahmundry.
4) Dachepalli Kanakavalli, W/o.Sriram, Hindu, 45 years, Trade, Challavari Street, Visakhapatnam.
5) Pulletikurti Bhaskara Rao,S/o. China Sanyasi Raju, Hindu, 45 years, Bondavari Street, Rajahmundry.
6) Dasari Nageswara Rao, S/o. China Sanyasi Raju, Hindu, 45 years, Vizianagaram.
7) Pulletikurti Veerabrahmam, S/o. Narayana Murthy, Hindu, 75 years, Trade, 4th Street, Tummalava, Rajahmundry.

పై కోర్టు వారి ఆదేశానుసారం 2 టు 7 ప్రతివాదులకు నోటీసులు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా పంపినప్పటికి అమలు జరగనందున, కోర్టు వారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీస్‌గా మీకు నోటీసు ఈ పేపర్ ద్వారా ఆర్డర్ వేసినారు. కావున సదరు కేసులో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో ది. **30-01-2025వ తారీఖున ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి వారి అభ్యంతరాలను తెలియపరచుకోని ఎడల కోర్టు వారు తీర్మానం చేయుదురు అని గ్రహించవలెను.

APPANA VENKATESWARA RAO
Advocate for Petitioner
Rajahmundry Rajahmundry
Dt: 3-1-2025 Cell: 92466 51550